కారు.. ప్రచార జోరు

- ఇంటింటికీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రతుల పంపిణీ
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని అభ్యర్థన
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి

గోపాల్‌పేట, నవంబర్ 23: గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో కారు ప్రచారం జోరుగా సాగుతున్నది. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలు ప్రజలకు వివరిస్తూ గురువారం ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని, మరోమారు కేసీఆర్ సర్కార్‌ను అధికారంలోకి తెచ్చుకునేందుకు కారు గుర్తుపై ఓటు వేసి వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గోపాల్‌పేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ మతీన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోదండం, గ్రామాధ్యక్షుడు గుండ్రాతి రాజేశ్‌గౌడ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు మణ్యం నాయక్, నాయకులు బాలరాజు, కాశీనాథ్, సురేందర్, శరత్‌బాబు, భాస్కర్, గోపాల్, రాజేశ్, నాగరాజు, మహేశ్, శ్రావణ్‌కుమార్, మైసూస్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

21వ వార్డు నందిమళ్ల గడ్డలో ప్రచారం చేస్తున్న మంత్రి కూతురు తేజస్విని



24వ వార్డులో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

6వవార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్ కంచెరవి, నాయకులు



శ్రీరంగాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి

పెబ్బేరు, నవంబర్ 23: తెలంగాణలో ఇప్పటి వరకు కేసీఆర్ నాయకత్వంలో చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులు జరిగాయని, అందుకే మూడోసారి కూడా బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని బీఆర్ఎస్ పెబ్బేరు మండలాధ్యక్షుడు వనం రాములుయాదవ్ విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, కార్యకర్తలను సమాయత్తం చేస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఫలాలను అనుభవిస్తోందని చెప్పారు. ప్రజానీకం ఏదైతే కోరుకున్నారో అది కండ్ల ముందు కనబడుతోందని తెలిపారు. అన్నిరంగాల్లో విశేష అభివృద్ధి సాధించి దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరిందని పేర్కొన్నారు. మళ్లీ అధికారమిస్తే మరిన్ని వసతులు కల్పిస్తామన్నారు. ప్రతిఒక్కరికీ కేసీఆర్ బీమా, రైతుబంధు రూ.16వేలకు పెంపు, రూ.400కు గ్యాస్ సిలిండరు, పింఛన్లు రూ. 5016కు పెంపు, పేద మహిళలకు రూ.3వేల భృతి, రేషన్‌కార్డులపై సన్నబియ్యం వంటి పథకాలను అమలు చేయనున్నట్లు వివరించారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

శ్రీరంగాపురం, నవంబర్ 23: మండలంలోని శ్రీరంగాపురం, వెంకటాపురంలో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ధీమా కేసీఆర్ బీమా అని పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి పేద ఇంటికి రైతుబీమా తరహాలో ఎల్ఐసీ ద్వారా రూ.5లక్షల జీవిత బీమా ఇవ్వడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి దోహదపడే విధంగా రూపుదిద్దుకున్నదన్నారు. మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని ఓటర్లకు వివరిస్తూ వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి అన్నివర్గాల వారు మద్దతు ఆయన గెలుపులో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు మహేశ్‌గౌడ్, నరేశ్‌నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి

వనపర్తి, నవంబర్ 23: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యపడిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని 24వ వార్డులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, 21వవార్డు నందిమళ్ల గడ్డలో మంత్రి కూతురు తేజస్విని, 6వ వార్డులో కౌన్సిలర్ కంచెరవి, 13వ వార్డులో కౌన్సిలర్ పుట్టపాకుల మహేశ్, నాయకులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్ష్మయ్య వార్డుల్లోని గడపగడపకూ వెళ్లి మంత్రి నిరంజన్‌రెడ్డి బీఆర్ఎస్ కారుగుర్తు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, నిరంజన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే సంక్షేమ పథకాలు పొందాలంటే మూడోసారి కూడా కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. నియోజకవర్గంలో మంత్రి నిరంజన్‌రెడ్డి మరోసారి గెలవాలన్నారు.

తండ్రి గెలుపు కోసం తనయ ప్రచారం

21 వవార్డు నందిమళ్ల గడ్డలో మంత్రి కూతురు తేజస్విని వనపర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఓట్లు వేయాలంటూ గురువారం ఓటర్లను అభ్యర్థించారు. వనపర్తి పట్టణంలో పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని అంశాలను వార్డులోని ఓటర్లకు వివరిస్తూ ఓట్లు వేయాలని కోరారు. నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధే తన లక్ష్యమంటూ పరితపించే తన తండ్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని రెండోసారి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ సాకారంతో వనపర్తి నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేశారన్నారు. నందిమళ్ల గడ్డకు సాగునీళ్లు అందించారని, సమీపంలో బైపాస్ రోడ్డు మార్గం కూడా వస్తుందన్నారు. ప్రచారంలో కోళ్ల వెంకటేశ్, గులాం ఖాదర్, బొజ్జన్న, శాంతన్నగౌడ్, గట్టుశశి, గుంటి ప్రవీణ్‌సాగర్, రాము, ప్రశాంత్, శ్రీధర్, భాను, రాజు, చెన్నరాములు, బీరయ్య, గంధం విజయ్, నందిమల్ల కిరణ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



బున్యాదిపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు

ఈ గట్టున హ్యాట్రిక్ సీఎం

ఆ గట్టున అందరూ సీఎంలే

ఈ గట్టునుంటావా? ఆ గట్టునుంటావా?

నీ ఓటు ఎవరికి?

తెలంగాణమా తేల్చుకో

ఖిల్లాఘణపురం మండలంలో మంత్రి నిరంజన్‌రెడ్డికి డప్పు వాయిద్యాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు,

మంత్రి ప్రసంగాన్ని వింటున్న జనం

గోపాల్‌పేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు